**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.12.2018.**

# ఆర్టీసి కండెక్టర్‌పై గోడవ పడి కొట్టిన కేసులో నిందితునకు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం. 792/2013 సెక్షన్ 353, 506 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా, మండవల్లి మండలం, గున్ననపూడి గ్రామానికి చెందిన ముత్యాల ఎలీష(38)పై ది.21.12.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువై నందున నిందితునకు రూ.10,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నం ఆర్.టి.సి బస్సు కండెక్టర్ చిట్టి పూల్లారావు(38) రూట్ నెం.1 నందు విధులు నిర్వహిస్తుండగా ది.19.12.2013న మధ్యహ్నం 2.15 గంటల సమయంలో కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఒక వ్యక్తి బస్సు ఎక్కి కంకిపాడు టికెట్ అడుగగా ఆ వ్యక్తితో కండెక్టర్ ఈ బస్సు కంకిపాడు వెళ్ళదు పోరంకి వరకు వెళ్ళుతుందని చెప్పగా, దానికి పై నిందితుడు పోరంకి వరకు టిక్కెట్ తీసుకుని మార్గం మధ్యలో నిందితుడు కండెక్టర్‌ను మరియు ప్రయాణికులను దుర్భషలు ఆడుతూ కామయ్యతోపు సెంటర్ వద్ద బస్సు దిగపోగా, బస్సు పోరంకి వెళ్ళిగా నిందితుడు పోరంకి సెంటర్‌కు వెళ్ళి మరలా బస్సు ఎక్కి కండెక్టర్‌తో గొడవపడి, కామయ్య తోపు సెంటర్‌కు వచ్చు సరికి కండెక్టర్‌ను బస్సులోంచి క్రిందకు త్రోచి కండెక్టర్ దగ్గర ఉన్నటువంటి నగదు బ్యాగ్‌ను లాక్కుని పారిపోయే ప్రయత్నం చేయగా నిందితుడిని దగ్గరలోని ట్రాఫిక్ పోలీస్ వారిసహాయంతో నిందితుడిని అధుపులోకి తీసుకుని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన గొడవపై కండెక్టర్ చిట్టి పూల్లారావు(38) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ డబ్ల్యూ.ఎ.ఎస్.ఐ శ్రీమతి కృష్ణ కుమారి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణాజిల్లా, మండవల్లి మండలం, గున్ననపూడి గ్రామానికి చెందిన ముత్యాల ఎలీష(38)ను, ది.19.12.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కృష్ణాజిల్లా, మండవల్లి మండలం, గున్ననపూడి గ్రామానికి చెందిన ముత్యాల ఎలీష(38)పై న్యాయ స్థానంలో నేరం ఋజువై నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు ది.21.12.18న నిందితునకు రూ.10,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ కె.శ్రీకృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఆరుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---